# తొలి అక్షరం

Tholi Aksharam.com

మా అక్షరమే మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 01 సంచిక : 183 శుక్రవారం 24-05-2024 పేజీలు : 5



## విలేకరులు కావలెను

**తొలి అక్షరం తెలుగు దినపత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.


# హత్యకు జూపల్లిదే బాధ్యత

**వనపర్తి, మే 23 :** బీఆర్ఎస్ నేత శ్రీధర్‌రెడ్డిది రాజకీయ హత్యేనని, మంత్రి జూపల్లి దీనికి బాధ్యత వహించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. జూపల్లిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. గులాబీ పార్టీ శ్రేణులపై జరుగుతున్న దాడులు, హత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు రాష్ట్రంలో పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని, కార్యకర్తలను తామే రక్షించుకుంటామని పేర్కొన్నారు. హత్యకు గురైన బీఆర్ఎస్ నేత శ్రీధర్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. గడచిన ఐదు నెలల్లో ఎన్నో హత్యలు జరిగాయని తెలిపారు. రేవంత్‌రెడ్డి అసమర్థ పాలనకు ఇది నిదర్శనమని విమర్శించారు.

- ◆ మంత్రివర్గం నుంచి ఆయనను బర్తరఫ్ చేయాలి
- ◆ బీఆర్ఎస్ నేతలపై దాడులు జరుగుతుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారు
- ◆ మా కార్యకర్తల సహనానికి పరీక్ష పెట్టొద్దు
- ◆ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వార్నింగ్



చేయించాలని డిమాండ్ చేశారు. హత్యలకు ఫుల్‌స్టాఫ్ పెట్టకుంటే వారి ఇండ్లను ముట్టడించడానికి వెనుకాడబోమని హెచ్చరించారు.

**సీబీఐ విచారణ జరగాలి: బీరం, గువ్వల**

బొద్దు శ్రీధర్‌రెడ్డి హత్యపై సీబీఐ విచారణ చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ పెద్దల హస్తం లేకుండా ఈ హత్య జరగలేదని, ఎవరిని కదలించినా సంకోచం లేకుండా ఈ విషయాన్ని చెబుతారని పేర్కొన్నారు. ముమ్మాటికీ రాజకీయ కుట్ర ద్వారానే ఈ హత్య జరిగిందని తెగేసి చెప్పారు. సమాచారం తెలిసిన వెంటనే వందల కిలోమీటర్ల దూరం నుంచి తమ నాయకుడు కేటీఆర్ తరలిరావడం బాధిత కుటుంబం, బీఆర్ఎస్ కార్యకర్తల్లో కొండంత ధైర్యాన్ని నింపిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ హత్యా రాజకీయాలకు తెరలేపిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వం అండతోనే దాడు లు, హత్యలు జరుగుతున్నాయని, ఇటీవలే తాము రాష్ట్ర పోలీసు అధికారులను కలిసి మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. దాడులకు ప్రతిదాడులు త మ సంస్కృతి కాదని, కాంగ్రెస్ బెదిరింపులకు భయపడబోమని తేల్చి చెప్పారు.



కాంగ్రెస్ ప్రభుత్వంలో కొల్లాపూర్ నియోజకవర్గంలో శ్రీధర్‌రెడ్డిది రెండో హత్య అని గుర్తుచేశారు. కొల్లాపూర్‌ను జ్యుడీషియల్ ప్రాంతంగా ప్రకటించాలని కోరారు. 80 ఏండ్లు పైబడిని శ్రీధర్‌రెడ్డి తండ్రి శేఖర్‌రెడ్డి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో హత్యలో మంత్రి జూపల్లి ప్రమేయం ఉందని పేర్కొన్నారని, అలా చెప్పడంతో పోలీసులు తనపై ఒత్తిడి తెస్తున్నారని ఆయన చెప్పడం చూస్తుంటే మనసు తరక్కుపోతున్నదని పేర్కొన్నారు. ప్రజాపాలన పేరుకేనని, అడుగడుగునా ప్రతీకార చర్యలు, హత్యలు జరుగుతుంటే ఎంతోకాలం చూస్తూ ఊరుకోబోమని తేల్చి చెప్పారు. తెలంగాణకు హత్యల సంస్కృతి సరికాదని, పదేండ్లు ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో ఆరు నెలలు కూడా దాటని రేవంత్ పాలన అరాచకాలకు కేరాఫ్‌గా మారిందని విమర్శించారు. సీఎంకు చిత్తశుద్ధి ఉంటే జరుగుతున్న హత్యలపై ప్రత్యేక జ్యుడీషియల్ టీంతో విచారణ

**రాజకీయ ప్రేరేపిత హత్య: నిరంజన్‌రెడ్డి**

వనపర్తి, మే 23 : బీఆర్ఎస్ నేత శ్రీధర్‌రెడ్డిది రాజకీయ ప్రేరేపిత హత్య అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఓ ప్రకటనలో ఆరోపించారు. హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కొల్లాపూర్ నియోజకవర్గంలోని లక్ష్మీపల్లిలో బీఆర్ఎస్ మండల నేత శ్రీధర్‌రెడ్డి హత్యకు గురవడంతో తాను తీవ్ర దిగ్భ్రాంతికి గురైనట్లు పేర్కొన్నారు. ఐదు నెలల కాలంలోనే ఇద్దరు గులాబీ పార్టీ నాయకులు హత్యకు గురికావడడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తంచేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో పదేండ్ల కాలంలో ఒక్క హింసాత్మక చర్యగానీ, హత్యలు గానీ చోటు చేసుకోలేదని గుర్తు చేశారు. గతంలో ఎన్నికలు ముగిసిన తర్వాత ప్రజాస్వామ్యయుతంగా పాలన చేశామని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో రాజకీయ ద్వేషాలను వ్యక్తిగత ద్వేషాలుగా తీసుకొని దాడులకు తెగబడుతున్నదని ధ్వజమెత్తారు. గతంలో గంట్రావ్‌పల్లిలో మల్లేశ్ యాదవ్‌ను, బుధవారం శ్రీధర్‌రెడ్డిని గొడ్డళ్లతో నరికి చంపడం హేయమని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజాస్వామ్యంలో హత్యలకు తావు లే దని, పార్టీ శ్రేణులు ధైర్యంగా ఉండాలని, ఆత్మస్థైర్యం కోల్పోవద్దని, అండగా ఉంటామని భ రోసా కల్పించారు. శ్రీధర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. హత్య ఘటనపై సమగ్ర విచారణ చేసి అరెస్టు చేయాలని ఫోన్‌లో ఎస్పీని కోరినట్టు వివరించారు.

## ధ్యాన మందిరానికి నిధులు కేటాయిస్తాం-రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:** తెలంగాణలో బౌద్ధ బిక్షులకు తగిన గౌరవం ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాజ్యం, అధికారం ఉండి వాటిని కాదని 29 ఏళ్ల వయసులో శాంతి కోసం బుద్ధుడు ఆలోచించారన్నారు. రెండున్నర వేల సంవత్సరాలుగా బౌద్ధ సిద్ధాంతం నిలబడి ఉందని ఉద్ఘాటించారు. బుద్ధ పూర్ణిమ సందర్భంగా సికింద్రాబాద్‌లోని మహా బుద్ధ విహార్‌ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గొప్ప క్షేత్రాన్ని సందర్శించిన అనుభూతి కలిగిందని తెలిపారు. ప్రతి పనిని ధ్యానంగా చేయాలన్న సూచనలో చాలా అర్థం ఉందని ఈ సూక్తిలో నుంచి ఎంతో స్ఫూర్తిని పొందారని చెప్పారు. ఏ పని అయినా తాను ఎంతో ధ్యానంగా చేస్తానని స్పష్టం చేశారు. ధ్యాన మందిరం కోసం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి నిధులు మంజూరు చేస్తానని అన్నారు. ఒక పాఠశాలను నిర్వహించాలని తాను కోరుతున్నానని చెప్పారు. సమాజంలో అసహనం, అసూయ పెరిగిపోతున్నాయన్నారు. సమాజంలో స్పర్థలు, ఉద్వేగాలు పెరిగేలా వాతావరణం నెలకొని ఉందన్నారు. బుద్ధుని సందేశం దేశానికి ఇప్పుడు ఎంతో అవసరమన్నారు. బుద్ధుడి సందేశాన్ని సమాజంలో ప్రతి ఒక్కరికి చేరవేయడానికి అవసరమైన సహాయాన్ని అందిస్తామని తెలిపారు. ఈ ప్రభుత్వం మీది అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

## అవినీతి చేయకుండానే కవితపై 8 వేల పేజీల ఛార్జిషీట్ దాఖలు చేశారా?: మంత్రి కోమటిరెడ్డి

- కవిత జైలుకు వెళ్లిందనే ఫ్రస్టేషన్‌లో రేవంత్‌పై కేటీఆర్ ఇష్టారీతిన మాట్లాడుతున్నారని ఆగ్రహం
- లోక్ సభ ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందని జోస్యం
- కేటీఆర్‌కు బీఆర్ఎస్ఎల్పీ ఇస్తే హరీశ్ రావు కొత్త దుకాణం పెడతారని వ్యాఖ్య



**హైదరాబాద్:** ఎలాంటి అవినీతి చేయకుండానే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై 8 వేల పేజీల ఛార్జిషీట్‌ను దాఖలు చేశారా? అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎద్దేవా చేశారు. కవిత జైలుకు వెళ్లిందనే ఫ్రస్టేషన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఇష్టారీతిన మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. కేటీఆర్ మాటలు అసహ్యంగా ఉన్నాయన్నారు. రేవంత్ రెడ్డిని కేటీఆర్ ఎందుకు తిడుతున్నారని నిలదీశారు. మహిళలకు ఉచిత

మిగతా 2లో

## ఎన్నికల్లో ఫలితాలు ఆశ్చర్యకరంగా ఉంటాయి: రాహుల్ గాంధీ

- ◆ ఢిల్లీలో ఏపీ, తెలంగాణ భవన్ కు వెళ్లిన రాహుల్ గాంధీ
- ◆ ఇండియా కూటమి గెలవబోతోందని ధీమా
- ◆ మోదీ తాను దేవదూతనని చెప్పుకుంటున్నారని విమర్శలు
- ◆ నేరుగా సైకియాట్రిస్ట్ వద్దకు తీసుకెళ్లాలని ఎద్దేవా



**ఢిల్లీ:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేడు ఢిల్లీలోని ఏపీ, తెలంగాణ భవన్ కు వెళ్లారు. అక్కడ ఆయన మాట్లాడుతూ, ఈసారి ఎన్నికల ఫలితాలు ఆశ్చర్యకరంగా ఉంటాయని తెలిపారు. ఇండియా కూటమి గెలవబోతోందని ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీలోని ఏడు సీట్లలోనూ విజయం సాధిస్తామని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యాంగం, రిజర్వేషన్లు వంటి కీలక అంశాలపై దాడి చేస్తున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. దేశ సంపదను అదానీకి దోచిపెడుతున్నారని మండిపడ్డారు. ఇటీవల మోదీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, తనది సాధారణ జన్మ కాదని, తాను దైవాంశ సంభూతుడినని, దేవదూతనని చెప్పుకొచ్చారు. తన తల్లి బతికున్నంత కాలం తాను జీవ సంబంధంగా జన్మించినట్టుగానే భావిస్తానని, ఆ తర్వాత నుంచి మాత్రం తనను ఆ దేవుడే పంపించినట్టు భావిస్తానని అన్నారు. దీనిపై రాహుల్ గాంధీ వ్యంగ్యం ప్రదర్శించారు. ఎవరైనా ఒక వ్యక్తి తాను జీవ సంబంధంగా పుట్టలేదు అని చెబితే, అతడిని నేరుగా సైకియాట్రిస్ట్ వద్దకు తీసుకెళ్లాల్సిందేనని ఎద్దేవా చేశారు.ఇప్పుడు జరుగుతోన్న ఎన్నికలు రాజ్యాంగ పరిరక్షణలో అత్యంత కీలకమైనవని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. బిజెపి ఎప్పుడూ రాజ్యాంగాన్ని ముక్కలు ముక్కలు చింపిపారేయాలని చూస్తోందని ఆరోపించారు. ఈ ధోరణిని నిలువరించే దిశలో ఇప్పటి ఓటు ఓ ఆయుధం అవుతుందని ఆయన తెలిపారు. ఈశాన్య ఢిల్లీలోని దిల్షాద్ గార్డెన్‌లో జరిగిన ఎన్నికల సభలో గురువారం రాహుల్ మాట్లాడారు.ఢిల్లీ: పార్టీ అభ్యర్థి కన్హయ్యకుమార్ గెలుపుకోసం ఆయన ప్రచారం సాగిస్తున్నారు. బిజెపి వారికి భారతీయ జెండా అన్నా, భారతీయ రాజ్యాంగం అన్నా పడదని, వీటిని వారు ఏనాడూ ఆమోదించలేదని విమర్శించారు. రాజకీయ కారణాలతో అంతకు మించిన సంకుచితవాదంతో

మిగతా 2లో

## సీఎం పదవికి రాజీనామా చేయను... అలా చేస్తే బీజేపీకి ఆ అవకాశం ఇచ్చినట్లే: కేజ్రీవాల్

- ◆ తనకు అధికారం ముఖ్యం కాదని వ్యాఖ్య
- ◆ గతంలో తాను ముఖ్యమంత్రి పదవిని వదిలేశానని గుర్తు చేసిన కేజ్రీవాల్
- ◆ రాజీనామా చేస్తే మరో సీఎంను అరెస్ట్ చేసేందుకు బీజేపీకి అవకాశమిచ్చినట్లే అవుతుందని వ్యాఖ్య
- ◆ మమతా బెనర్జీ.. స్టాలిన్‌లను కూడా అరెస్ట్ చేయవచ్చునన్న కేజ్రీవాల్ అందుకే రాజీనామా చేయడం లేదని స్పష్టీకరణ



2లో

## వెంటనే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి-మాజీమంత్రి హరీశ్‌రావు



2లో

## రాజ్యాంగ పరిరక్షణకు ఓటే ఆయుధం: సోనియా

- రాజ్యాంగ పరిరక్షణకు ఓటే ఆయుధం
- సోనియా గాంధీ వీడియో సందేశం



**న్యూఢిల్లీ :** ఢిల్లీలో ఎన్నికల ప్రచారానికి తుది రోజు నేపథ్యంలో కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ గురువారం వీడియో సందేశం వెలువరించారు. ఇవి ఆషామాషీ ఎన్నికలు కావని, ప్రమాదంలో పడ్డ దేశ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సి ఉందని, ఈ దిశలో ప్రజలు కూడా పాలుపంచుకోవాలని కోరారు. ఢిల్లీలో మొత్తం ఏడు ఎంపి స్థానాలలోనూ ఇండియా కూటమి అభ్యర్థులు గెలిచేలా చేయడం అందరి బాధ్యత అని చెప్పారు. ఎవరూ తమ ఓటును తక్కువ అంచనా వేసుకోవద్దు .మీ ఓటు విలువ ఎంతో అమూల్యం. మీ ఈ ప్రతి ఒక్క ఓటు ఉద్యోగకల్పనకు దారితీస్తుంది. ద్రవ్యోల్బణం తగ్గిస్తుంది. మహిళా సాధికారికతకు వీలు కల్పిస్తుంది. ఉజ్వల భవిత గల భారత్‌లో సమానత వెల్లివిరుస్తుంది. అయితే ఈ ఓటును మీరు ఏ విధంగా వాడుకుంటున్నారనే దానిపైనే దీని విలువ సార్థకం అవుతుందన్నారు.

# ఎన్నికల్లో ఫలితాలు ఆశ్చర్యకరంగా ఉంటాయి: రాహుల్ గాంధీ



ఈ విధంగా వ్యవహరించడం ఎంతవరకు సబబు? అని రాహుల్ నిలదీశారు. వారికి వారి అజెండా తప్పితే దేశ గౌరవప్రద జెండా అవసరం లేదని విమర్శించారు. ఈసారి ఎన్నికల ప్రచారసభలలో బిజెపి నేతలు ప్రత్యేకించి మోడీ కూడా తాము రాజ్యాంగాన్ని మార్చివేయాలని అనుకుంటున్నామని బహిరంగంగా అంగీకరించారని , దీనిని ఎవరైనా సహిస్తారా? అని ప్రశ్నించారు.రాజ్యాంగ పరిరక్షణకు కలిసికట్టుగా సాగాల్సి ఉందని, ఇప్పుడు సరైన సదవకాశం వచ్చిందని, రాజ్యాంగాన్ని భక్షించేందుకు సిద్ధం అవుతున్న వారికి ఓటుద్వారానే జవాబు చెప్పాల్సి ఉంటుందని పిలుపు నిచ్చారు. రాజ్యాంగం అత్యంత విలువైనది, ఇది కేవలం ప్రకరణలతో కూడిన పుస్తకం కాదు , ఇందులో మన దేశపు సిద్ధాంతపరమైన వారసత్వ ప్రవంతి ఇమిడి ఉంది, గాంధీ, అంబేద్కర్ , నెహ్రూ వంటి వారి ఆలోచనలకు వేదిక అయి ఉందని తెలిపారు. రాజ్యాంగాన్ని మార్చడం బిజెపికి తేలిక అనుకుంటున్నారేమో, వారు గనుక ఈ చర్యకు దిగే ధైర్యం చేస్తే కోట్లాది మంది భారతీయల నుంచి వ్యతిరేకతను ఎదుర్కొవల్సి వస్తుందని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో ఎన్నికల ప్రచారానికి గురువారం చివరిరోజు. ఈ నెల 25న పోలింగ్ జరుగుతుంది. ఢిల్లీలో మొత్తం ఏడు ఎంపీ సీట్లు ఉన్నాయి. కాంగ్రెస్ ఆప్ నడుమ ఎన్నికల సర్దుబాట్లు జరిగాయి.ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ గురువారం ఢిల్లీ మెట్రో రైలులో ప్రయాణించారు. ఢిల్లీ మెట్రోలో ఆయన ప్రయాణిస్తున్న వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. మెట్రోలో ఆయన సామాన్యులతో ముచ్చటించారు. అడిగిన వారికి సెల్ఫీలు ఇచ్చారు. యువతతో మాట్లాడారు. ఓ చిన్నారితో సరదాగా ఆడుకున్నారు. యువనేతను దగ్గర నుంచి చూసిన కొంతమంది ఫొటోలు తీసుకున్నారు. ఈశాన్య ఢిల్లీ లోక్ సభ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కన్హయ్య కుమార్‌తో కలిసి రాహుల్ గాంధీ మెట్రోలో ప్రయాణించారు. మంగోల్‌పురి ర్యాలీకి వెళుతున్న సమయంలో ఆయన రైల్లో ప్రయాణించారు. రాహుల్ కూడా మెట్రోలో ప్రయాణించిన ఫొటోలను ఎక్స్ వేదికగా షేర్ చేశారు.'ఢిల్లీవాసులతో మెట్రో రైల్లో ప్రయాణించాను. తోటి ప్రయాణికులను కలుసుకుని వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నాను. ఢిల్లీలో మెట్రోను నిర్మించాలనే మా (కాంగ్రెస్) చొరవ ప్రజారవాణాకు ఎంతో సౌకర్యవంతంగా మారిందని నిరూపితమైంది. ఇందుకు చాలా సంతోషంగా ఉంద'ని ట్వీట్ చేశారు. ఢిల్లీలో ఈ నెల 25న పోలింగ్ జరగనుంది. ప్రచారం ఈరోజుతో ముగిసింది.

# అవినీతి చేయకుండానే కవితపై 8 వేల పేజీల ఛార్జిషీట్ దాఖలు చేశారా?: మంత్రి కోమటిరెడ్డి

బస్సు ప్రయాణం ఇచ్చినందుకా? లేక 30 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టినందుకా? ఎందుకు తిడుతున్నారని ప్రశ్నించారు. గురువారం ఆయన హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... లోక్ సభ ఎన్నికల ఫలితాల తర్వాత బీఆర్ఎస్ దుకాణం బంద్ కావడం ఖాయమని జోస్యం చెప్పారు. జూన్ 5 తర్వాత బీఆర్ఎస్ కార్యకర్తలే ఆ పార్టీ నేతలను వెంటపడి కొడతారన్నారు. కేసీఆర్ కుటుంబం రాష్ట్ర సంపదను దోచుకున్నది సరిపోక ఇంక ఢిల్లీకి కూడా వెళ్లిందని మద్యం పాలసీ కేసును ఉద్దేశించి విమర్శించారు. రేవంత్ రెడ్డికి భయపడి కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ఎల్పీ బాధ్యతను కేటీఆర్‌కు ఇస్తే హరీశ్ రావు కొత్త దుకాణం పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.పదేళ్లపాటు తెలంగాణను పాలించిన కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పుల రాష్ట్రాన్ని ఇచ్చారని మండిపడ్డారు. జిల్లాల్లో మున్సిపాలిటీల అనుమతులు లేకుండానే బీఆర్ఎస్ కార్యాలయాలు నిర్మించారని ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రుల భవనాలు 14 అంతస్తులకు మించరాదని నిబంధనలు ఉన్నాయని... కానీ ఎల్బీనగర్ ఆసుపత్రి స్థలానికి ఎన్‌వోసీ లేకుండా నిర్మాణం చేపట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను తాము ప్రాధాన్యతా క్రమంలో నెరవేర్చుకుంటూ వెళతామన్నారు. వేసవిలో వడగళ్ల కారణంగా నష్టపోయిన రైతులకు రూ.1500 కోట్ల పరిహారం ఇచ్చామన్నారు. పేదలకు సన్నబియ్యం ఇవ్వాలనే సన్న వడ్లకు బోనస్ ఇస్తామని చెప్పామని తెలిపారు. దొడ్డు రకానికి బోనస్ ఇవ్వమని తాము చెప్పలేదన్నారు.పదవి పోయిందనే ఫ్రస్టేషన్ లో కేటీఆర్ మాట్లాడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఫైర్ అయ్యారు. ముఖ్యమంత్రిని పట్టుకుని కేటీఆర్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎన్నికల ఫలితాల తరువాత బీఆర్ఎస్ భూస్థాపితం కాబోతుందని మంత్రి కోమటిరెడ్డి జోష్యం చెప్పారు. ఇవాళ ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. మహిళలకు ఉచిత ప్రయాణం, ఉచిత గ్యాస్, జీరో కరెంట్ బిల్లు ఇవ్వడం తప్పా..! అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన 30 వేల ఉద్యోగాలు మేమే ఇచ్చినం అని కేటీఆర్ అంటున్నారని. మీ ప్రభుత్వంలో ఎందుకు ఉద్యోగాలు ఇవ్వలేకపో యారంటూ మండిపడ్డారు. కేసీఆర్ ఫామ్ హౌజ్ లో పడుకుంటే నువ్వే కదా రాష్ట్రాన్ని ఫలించారని, అధికారం చేపట్టగానే న్యాయ చిక్కులని తొలగించి ఉద్యోగాల భర్తీ చేపట్టం అని కోమటి రెడ్డి విమర్శలు గుప్పించారు.%ఇక, దుర్గం చెరువు మీద ఒక కేబుల్ బ్రిడ్జ్ కట్టి అది ఇది చేశామని బీఆర్ఎస్ నేతలు చెప్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి పరిశ్రమలు తెచ్చింది కాంగ్రెస్ పార్టీ.. చంద్రబాబు అంతో ఇంతో హైటెక్ సిటీ కడితే.. కాంగ్రెస్ పరిశ్రమలు తెచ్చింది.. పరిశ్రమలు పోతున్నాయని జ్ఞానం లేకుండా కేటీఆర్ మాట్లాడుతున్నాడు.. మీ లెక్క తండ్రి పేరు చెప్పుకుని మా ముఖ్యమంత్రి రాజకీయాల్లోకి రాలేదు.. ఇండిపెండెంట్ %గ్రూజ% గా గెలిచి ప్రజల కోసం పోరాడి ఈ స్థాయికి వచ్చారు రేవంత్ అంటూ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఒకటి రెండు స్థానాల్లో మాత్రమే %దీ=హా%కు డిపాజిట్ వస్తుంది.. మిగతా స్థానాల్లో డిపాజిట్ గల్లంతే.. కాంగ్రెస్ కు 12కు పైగా స్థానాలు వస్తాయి.. ఒక్క సీట్ కూడా రావడం లేదని కేటీఆర్ ఫ్రస్టేషన్ లో మాట్లాడుతున్నారని మంత్రి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఇక, రింగ్ రోడ్ ను అమ్ముకున్నారు.. ఎంత దోచుకున్నారో విచారణ చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. మీ మిత్ర పక్షం మోదీతో మాట్లాడి ఐటీఐఆర్ ఎందుకు తేలేదు కేటీఆర్?.. రిపేర్ చేసిన కూడా కాళేశ్వరంలోని మూడు డ్యాంలు ఉంటాయనే నమ్మకం లేదని రిపోర్ట్ వచ్చింది.. గ్రాడ్యుయేట్ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్ ఇష్టమొచ్చిన్నట్లు మాట్లాడుతున్నారని, ధనికులే కాదు పేదలు కూడా క్వాలిటీ అన్నం తినాలి.. నేను శ్రీధర్ బాబు అమెరికా పర్యటనకు వెళ్తున్నాం.. అమెరికాలోని కంపెనీల ప్రతినిధులతో భేటీ అవుతామన్నారు. అలాగే, టెట్ ఫీజు గురించి కేటీఆర్ బాధ పడుతున్నాడు.. కొందరు యువత ఉద్యోగాలు లేక అప్పులు తెచ్చుకుని వైన్స్ టెండర్లు వేశారు.. వైన్స్ టెండర్ కు రెండు లక్షల నాన్ రిఫండబుల్ డిపాజిట్ ను పెట్టి.. రక్తం పీల్చుకున్నారు.. పదేండ్లు అధికారంలో ఉన్న పార్టీ మూడు నెలల్లోనే ఇలా దిగజారిపోతుందా.. మీరు చేసిన అవినీతి, అక్రమాల వల్లే పార్టీ కూలిపోతుంది.. ఫలితాల తరువాత బీఆర్ఎస్ లో ఒక్కరు ఉండరు.. డిపాజిట్ రాని పార్టీలో ఎమ్మెల్యేలు ఎలా ఉంటారు అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు.

- యుపి సభల్లో అమిత్ షా
- కాంగ్రెస్‌కు 40, ఎస్‌పికి 4
- బంధుప్రీతితో ప్రతిపక్షం
- రిజర్వేషన్ల కోటాకు ఎసరు

# ఇప్పటికే 310 సీట్లు దాటాం

**సిద్ధార్థనగర్ / సంత్ కబీర్ నగర్ :** ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి నిర్ణీత రీతిలో విజయం సాధిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా విశ్వాసం వ్యక్తం చేశారు. ఇప్పటికి ముగిసిన ఐదు విడతల పోలింగ్ సరళిని చూస్తే బిజెపి 310 సీట్ల సంఖ్యను దాటిందని, మరో రెండు రౌండ్లు మిగిలి ఉన్నాయని చెప్పారు. ఇక కాంగ్రెస్‌కు ఈసారి 40 స్థానాలు కూడా రావడం కష్టమే అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని సిద్ధార్థనగర్‌లో అమిత్ షా గురువారం దొమరియగంజ్ బిజెపి అభ్యర్థి జగదాంబిక పాల్ గెలుపు కోసం జరిగిన ప్రచార సభలో మాట్లాడారు. కాంగ్రెస్‌కు 40 లోపు, ఇక ఈ పార్టీ మిత్రపక్షం ఎస్‌పికి నాలుగు స్థానాలు దక్కుతాయని అమిత్ షా వెల్లడించారు.ఇప్పటికే బిజెపి 310 దాటి మరింతగా ముందుకు వెళ్లే దిశలో ఉందన్నారు. రాష్ట్రంలోనే సంత్ కబీర్ నగర్‌లో జరిగిన సభలో మాట్లాడుతూ ఆయన విపక్ష నేతలకు బంధుప్రీతి, స్వార్థ బుద్ధి తప్పితే మరోటి లేదన్నారు. ఇందుకు అనేక ఉదాహరణలు ప్రస్తావించుకోవచ్చు. లాలూ ప్రసాద్ యాదవ్ తన కుమారుడిని సిఎం చేయాలని అనుకుంటారు. ఉద్ధవ్ థాకరే తన కుమారుడు ఎప్పుడు సిఎం అవుతాడా? అని చూస్తాడు. శరద్ పవార్‌కు కూతురిని ఈ స్థానంలో చూడాలని తపన ఉంది. ఇక సోనియా గాంధీ తన కుమారుడు ఎప్పటికైనా ప్రధాన మంత్రి కాకపోతాడా అనే ఆశ ఉంది. స్టాలిన్, మమత బెనర్జీ ఈ విధంగా పలువురికి వారి వారి రాజకీయ వారసులే అధికారంలోకి వచ్చి తీరాలనే ఆరాటం ఉందని విమర్శించారు.ప్రతిపక్షాలకు రిజర్వేషన్లపై రాజకీయ ఆలోచనలు తప్పితే మరో దృష్టి లేదన్నారు. ప్రతిపక్షాలు తమ ఓటు బ్యాంకుల భద్రతకు చివరికి ఎస్‌సి, ఎస్‌టి, ఒబిసిల రిజర్వేషన్ కోటాకు కూడా గండిపెడుతున్నాయని మండిపడ్డారు. రాహుల్ బాబాకు, అఖిలేష్ యాదవ్‌లు ఓటు బ్యాంకు రాజకీయాలతో కళ్లకు గంతలు కట్టుకుని ఉన్నారని వారు ఓ వర్గాన్ని ఎంచుకుని ప్రయోజనాలు కల్పిస్తారని, ఈ క్రమంలో కోట్లాది మంది బడుగు వర్గాల కోటాలకు ఎసరు పెట్టిన వారవుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్‌కు సరైన విధానాలు అంటూ ఏమీ లేవు. పాకిస్థాన్ నేతలు పిఒకె తమది అంటారు. ఇక ఇదే వరుసలో కాంగ్రెస్ నేతలు బయలుదేరి పాకిస్థాన్‌ను ఏమి అనవద్దు, వారి వద్ద ఆటంబాంబు ఉందంటారని అంటే వారు ఏం చేసినా మనం చూస్తూ కూర్చోవాలనేదే ఈ పార్టీ సందేశమా అని ప్రశ్నించారు. బిజెపి వారికి అణుబాంబులు ఇతరత్రా ధమ్కీలతో భయపడే స్థితి లేదని అమిత్ షా చెప్పారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ భారత్‌లో అంతర్భాగమే, దీనిని మనం ఖచ్చితంగా వెనకకు తీసుకుంటామని తెలిపారు.

# వెంటనే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి-మాజీమంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్:** తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని మాజీమంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. ఇవాళ జగిత్యాల జిల్లాలోని పూడూరు గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు.
అనంతరం రైతులతో మాట్లాడారు. తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు.అనంతరం హరీష్ రావు మాట్లాడుతూ రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల్లో వేచి చూస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోవట్లేదు అని రైతులు తెలిపారని వివరించారు. ధాన్యం తడిచి మొలకెత్తిందని వడ్లను కొనమని చెప్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారన్నారు.పండని సన్న వడ్లకు బోనస్ ఇస్తామని చెప్పడం తమను మోసం చేయడమే అని రైతులు అన్నారని తెలిపారు. తమ పక్షాన అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీయాలని తనను కోరినట్లు హరీష్ రావు వెల్లడించారు. అనంతరం జగిత్యాల జాయింట్ కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడిన హరీష్ రావు వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని కోరారు. తడిసిన ధాన్యం కూడా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.అంతకుముందు కొండగట్టు అంజనేయ స్వామిని ఈ ఉదయం దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు, సిబ్బంది
ఆలయ మర్యాదాలతో స్వాగతం పలికారు.
వేదపండితులు వేద ఆశీర్వచనలు అందజేశారు. పూజల అనంతరం స్వామవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించేందుకు వచ్చిన హరీష్‌రావును స్థానిక నేతలు సన్మానించారు.

# నకిలీ పాస్‌పోర్టు కేసులో మహిళ రిమాండ్

- 21 నకిలీ పాస్‌పోర్టుల జారీకి ఆమె సహకారం
- ప్రియుడి పరిచయంతో కటకటాల్లోకి యువతి
- 2 రోజుల కస్టడీ కోరుతూ సీఐడీ పిటిషన్ దాఖలు



**నాంపల్లి కోర్టులు, మే 23:** నకిలీ పాస్‌పోర్టు కేసులో సీఐడీ దూకుడు పెంచింది. మద్రాసు హైకోర్టు ఎదురుగా ఉన్న మ్యాట్ ఎంటర్‌ప్రైజెస్‌లో సేల్స్ అడ్మిన్‌గా పనిచేస్తున్న ప్రియా ధర్మలింగం అనే మహిళను ఈ కేసులో 27వ నిందితురాలిగా చేర్చి, అరెస్టు చేశారు. ఆమెను రెండు రోజుల కస్టడీకి అప్పగించాలని కోరుతూ గురువారం సీఐడీ అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. చంచల్‌గూడ మహిళా జైలులో ఉన్న నిందితురాలికి అధికారులు నోటీసులు జారీ చేశారు. పేరియస్వామితో 2020లో ప్రియకు పెళ్లి జరిగింది. చెన్నైలో వీరిద్దరు మూడేండ్లు కలిసి జీవనం సాగించారు. ఇద్దరి మధ్య ఏర్పడిన తగాదాల నేపథ్యంలో గతేడాదిగా భర్తకు దూరంగా ఉంటున్న ప్రియకు మోహన్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం పెళ్లి వరకు వెళ్లినా, అనివార్య కారణాల వల్ల పెళ్లి జరగలేదు. మోహన్‌కు ఏజెంట్లతో ఉన్న పరిచయాల గురించి ఫోన్ ద్వారా ప్రియకు చేరవేశాడు. శ్రీలంకకు చెందిన వారి వివరాలను ప్రియకు అందించాడు. మోహన్ నెథర్‌ల్యాండ్‌లో ఉంటూనే ఫోన్‌ద్వారా ఏజెంట్ మురళి, గ్జేవియర్ నంబర్లను ప్రియకు అందజేయడంతో ఈ వ్యవహారాన్ని ఆమె నడిపింది. ఈ పరిచయం ప్రియను కటకటాల్లోకి నెట్టింది. ఆమెను సీఐడీ అధికారులు చెన్నైలో అరెస్టు చేసి, 6వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు ఎదుట హాజరుపర్చగా.. 14 రోజుల పాటు రిమాండ్ విధించింది. మోహన్‌తో ఆమెకు ఏర్పడిన పరిచయంతో శ్రీలంకకు చెందిన వారికి నకిలీ సర్టిఫికెట్లు, గుర్తింపు కార్డులను మురళి (ఏ13), జాన్ గ్జేవియర్ (ఏ19) సహాయంతో తయారు చేయించి, పాస్‌పోర్టులకు దరఖాస్తు చేసింది. శ్రీలంక జాతీయులైన 21 మందికి నకిలీ భారత పాస్‌పోర్టులను రూపొందించి, వారికి అందజేసింది. నకిలీ పాస్‌పోర్టుల తయారీ కోసం మురళికి ఆన్‌లైన్ ద్వారా డబ్బులను పంపించినట్టు సీఐడీ విచారణలో వెల్లడైనట్టు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆమె నుంచి మరింత సమాచారాన్ని సేకరించాల్సి ఉన్నదని కోరారు. ఆమెను విచారిస్తే శ్రీలంకకు చెందిన జాతీయులు ఎంతమంది ఏజెంట్లను సంప్రదించారో అన్న విషయం తెలుస్తుందన్నారు. సమయం సరిపోకపోవడంతో ప్రియను పూర్తి స్థాయిలో విచారించలేకపోయామన్నారు.

# బంగాళాఖాతంలో వాయుగుండం.. తెలంగాణలో తేలికపాటి వర్షాలు



పశ్చిమ మధ్య, దక్షిణ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతుందని, శనివారం నాటికి మధ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ నెల 25న తూర్పు మధ్య బంగాళాఖాతంలో తుఫానుగా మారే అవకాశాలున్నాయని, 26 నాటికి పశ్చిమ బెంగాల్ తీరానికి తుఫాను చేరుతుందని తెలిపింది. బంగాళాఖాతంలోని మరిన్ని ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు విస్తరిస్తున్నాయి. దక్షిణ బంగాళాఖాతం, అండమాన్ నికోబార్ దీవుల్లోకి రుతుపవనాలు విస్తరించాయి. ఈ క్రమంలో తెలంగాణలో రాగల రెండురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం,మహబూబాబాద్, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. శుక్రవారం నుంచి శనివారం ఉదయం వరకు భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్, హన్మకొండ, జనగామ, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు పడే సూచనలున్నట్టు తెలిపింది. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశాలున్నాయని వెల్లడించింది. శనివారం రాష్ట్రంలో పొడి వాతావరణం ఉండే అవకాశం ఉందని తెలిపింది.రాష్ట్రంలో గురువారం పలు చోట్ల తేలికపాటి వర్షం కురిసింది. సూర్యాపేట జిల్లా రఘునాథపాలెంలో గరిష్టంగా 19.3 మి.మి వర్షం కురిసింది. మరో వైపు పగటి ఉష్ణగ్రతలు 44డిగ్రీలను దాటేశాయి.అదిలాబాద్ జిల్లా అర్లిలో గరిష్టంగా 44.4డిగ్రీలు నమోదయ్యాయి. అదిలాబాద్‌లో 43.9, బేలలో 43.3, కామారెడ్డి జిల్లా దొంగ్లిలో 43.1, నిర్మల్ జిల్లా అబ్దుల్లాపూర్‌లో 42.9 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## సీఎం పదవికి రాజీనామా చేయను... అలా చేస్తే బీజేపీకి ఆ అవకాశం ఇచ్చినట్లే: కేజ్రీవాల్

**ఢిల్లీ:** తాను ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీనామా చేయబోనని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ స్పష్టం చేశారు. మద్యం పాలసీ కేసులో అరెస్టైన కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌పై ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆయన తన పదవికి రాజీనామా చేయాలని బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. దీంతో కేజ్రీవాల్ పైవిధంగా స్పందించారు. ఆయన ఓ ఛానల్‌తో మాట్లాడుతూ... తనకు అధికారం ముఖ్యం కాదన్నారు. మేం ప్రభుత్వంలో ఉన్నామా? లేక ప్రతిపక్షంలో ఉన్నామా? అనేది అనవసరమని వ్యాఖ్యానించారు. అది టైమ్ మాత్రమే నిర్ణయిస్తుందన్నారు. కానీ హామీలను పూర్తి చేయడమే తమ ముందున్న లక్ష్యమన్నారు.
గతంలో ఇన్‌కం ట్యాక్స్ కమిషనర్ పదవిని వదులుకొని మురికివాడల్లో పని చేశానన్నారు. 2013లో సీఎం పీఠమెక్కినప్పటికీ 49 రోజుల్లోనే ఆ పదవికి రాజీనామా చేశానని గుర్తు చేశారు. ఆనాడు ఎందుకు రాజీనామా చేశావు? అని ఎవరూ అడగలేదన్నారు. చిన్న ఉద్యోగాన్ని కూడా ఎవరూ వదులుకోరు... కానీ తాను సీఎం పదవినే వదిలేశానన్నారు. ప్రస్తుతం తాను ప్రజల కోసం పోరాడుతున్నానని... అందుకే రాజీనామా చేయడం లేదన్నారు.2015లో తమ పార్టీ 67 సీట్లు, 2020లో 62 సీట్లు గెలుచుకుందన్నారు. ప్రస్తుతం ఎన్నికల్లో తమను ఓడించలేమని గుర్తించిన మోదీ... తనను అరెస్ట్ చేయించారని ఆరోపించారు. తప్పుడు కేసులతో తమ వారిని అరెస్ట్ చేశారని మండిపడ్డారు. తాను కనుక సీఎం పదవికి రాజీనామా చేస్తే మిగతా రాష్ట్రాల్లోని ప్రతిపక్ష ముఖ్యమంత్రులను కూడా అరెస్ట్ చేసే అవకాశం కేంద్రంలోని బీజేపీకి ఇచ్చినట్లే అవుతుందని ఆయన వ్యాఖ్యానించారు. ఆ తర్వాత బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, తమిళనాడు సీఎం స్టాలిన్‌ను అరెస్ట్ చేయవచ్చునని.. అందుకే రాజీనామా చేయనని తేల్చి చెప్పారు.
జైల్లో తనను వేధించారని కేజ్రీవాల్ అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీని నాశనం చేయాలనే వారి ప్రయత్నాలు ఎప్పటికీ సఫలం కాబోవన్నారు. జైల్లో ఉండి ఢిల్లీ పాలనా బాధ్యతలు నిర్వర్తించేందుకు వీలుగా అవకాశం కల్పించాలని తాను కోర్టును కోరుతానన్నారు.

## 6 నెలల్లోనే ఛీ కొట్టించుకున్న ఒకే ఒక సీఎం రేవంత్ రెడ్డి: ఈటల రాజేందర్

**ఢిల్లీ:** కేవలం 6 నెలల కాలంలోనే ప్రజలతో ఛీకొట్టించుకున్న ఒకే ఒక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని బీజేపీ నేత ఈటల రాజేందర్ అన్నారు. రేవంత్ రెడ్డి పెద్ద సిపాయి అనుకున్నా... కానీ అంతా వట్టిదేనని ఎద్దేవా చేశారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉమ్మడి నియోజకవర్గాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా దేవరకొండలో ఆయన మాట్లాడుతూ... లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ 12 సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తద్వారా తెలంగాణలో బీజేపీ ఎక్కడ ఉంది? అనే వారికి బుద్ధి చెబుతామన్నారు. అసలు ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ఎన్ని సీట్లు గెలుస్తుందో చెప్పాలని ఎద్దేవా చేశారు.బీజేపీ పాలనలో ఒక్క కుంభకోణం కూడా లేదన్నారు. స్కాంలలో ఒక్క బీజేపీ మంత్రీ అరెస్ట్ కాలేదని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ హయాంలో అన్నీ కుంభకోణాలేనని... ఎంతోమంది మంత్రులు జైలుకు వెళ్లారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపిస్తే ఆయన ఎవరిని ప్రశ్నిస్తాడో చెప్పాలన్నారు. కొన్నిసార్లు రాజకీయాల్లో ఊహించని ఫలితాలు వస్తాయని... 2018లో తాను మంత్రిగా ఉన్నానని... బండి సంజయ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారని... కానీ ఆ తర్వాత మూడు నెలల కాలంలోనే 2019 లోక్ సభ ఎన్నికల్లో అదే బండి సంజయ్ లక్ష మెజార్టీతో గెలిచారన్నారు. ఇది బీజేపీకి మాత్రమే సాధ్యమవుతుందన్నారు. ఏ సర్వే సంస్థలూ ఊహించని విధంగా బీజేపీ బలపడిందన్నారు.

# తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది.



ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.

పి.సైదులు
ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# తీన్మార్ మల్లన్న భారీ విజయానికి అంతా కృషి చేయాలి

**- కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో రఘురాం రెడ్డి పిలుపు - మార్పు ఆవశ్యకతను వివరిద్దాం - ఇన్ చార్జ్ రఘునాథ్ యాదవ్**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),మే23:** ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు భారీ విజయాన్ని అందిద్దామని ఇందుకోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు విశేషంగా కృషి చేయాలని కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో పాలేరు నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ నాయకుల ఆత్మీయ సమావేశంలో ప్రసంగించారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పట్టభద్రులకు చేసిందేమీ లేదని విమర్శించారు.ఉద్యోగ,ఉపాధి అవకాశాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు.ప్రజా గొంతుకను చట్టసభలో వినిపించేందుకు తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ చేద్దామని అన్నారు.ప్రతి గ్రామంలో కమిటీగా ఏర్పడి క్షేత్రస్థాయిలో పట్టభద్రుల ఓట్లు అభ్యర్థించాలని కోరారు.

**పట్టభద్రుల వద్దకే మనం:**
**- రఘునాథ్ యాదవ్**

గ్రామ గ్రామాన పట్టభద్రుల వద్దకు వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేయాల్సిన ఆవశ్యకత వివరిద్దామని ఎమ్మెల్సీ ఎన్నికల పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ రఘునాథ్ యాదవ్ తెలిపారు.ప్రజా సంక్షేమం కోసం, పట్టభద్రుల వాణి వినిపించేందుకు తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యా, మౌలిక వసతుల కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, సీనియర్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, జెడ్పిటిసి బెల్లం శ్రీను, ఎంపీపీ మంగీలాల్,కాంగ్రెస్ రూరల్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, నాయకులు నెల్లూరి భద్రయ్య,చావా శివరామకృష్ణ,కొప్పుల అశోక్, మద్ది మల్లారెడ్డి,రైట్ చాయిస్ అధినేత మెండెం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న గొంతు వినిపించేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి


**- రాష్ట్ర మహిళా కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దినేని బేబీ స్వర్ణకుమారి**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),మే23:** శాసనమండలిలో మల్లన్న గొంతు వినిపించేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర మహిళా కార్పొరేషన్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని దేవి స్వర్ణకుమారి అన్నారు.గురువారం ఖమ్మం నగరంలో రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ మాజీ చైర్మన్,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మద్దినేని బేబీ స్వర్ణ కుమారి పాల్గొని మాట్లాడుతూ...ఎన్నికలలో అవలంబించవలసిన విధివిధానాలను తెలియజేశారు. ప్రతి ఒక్క కార్యకర్త ఈ మూడు రోజులు శ్రమించి పాలేరు శాసనసభ్యులు రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో తీన్మార్ మల్లన్న ని అత్యధికమెజార్టీతో గెలిపించి పాలేరు నియోజకవర్గ సత్తా చూపాలని నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు ప్రతి ఒక్కగ్రాడ్యుయేట్ ఓటర్ని ఓటు హక్కు వినియోగించుకునేలా ఆ ఓటు తీన్మార్ మల్లన్న కు వేసి గ్రాడ్యుయేట్స్ సమస్యలపై శాసనమండలిలో తీన్మార్ మల్లన్న గొంతు వినిపించేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్య మౌలిక వస్తువుల కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు, తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు జడ్పిటిసి బెల్లం శ్రీనివాస్,కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి,కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ,తిరుమలాయపాలెం ఎంపీపీ బోడ మంగీలాల్,మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, మద్ది మల్లారెడ్డి,రైట్ ఛాయిస్ అధినేత మొండెం కిరణ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పునూతల నాగేశ్వరరావు, తిరుమలాయపాలెం వైస్ ఎంపీపీ బుద్ధ వంశీకృష్ణ, ప్రముఖ వ్యాపారవేత్త బుద్ధ కనకయ్య, మిర్యాల విక్రం రెడ్డి,గుగ్గిళ్ళ అంబేద్కర్, చామకూరి శ్రీనివాస్,నల్లబెల్లి లింగయ్య,దూదిమెట్ల వెంకట్, జాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులు మాటల మాంత్రికుడు తీన్మార్ మల్లన్నను ఓడించాలి

**- ఉన్నత విద్యావంతుడు రాకేష్ రెడ్డిని గెలిపించాలి - మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు**



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,మే23:** తొర్రూర్ మండలంలోని వెలికట్టే గ్రామ శివారులో గల పిఎస్ఆర్ హైస్కూల్లో గురువారం బీఆర్ఎస్ పార్టీ వరంగల్ ఖమ్మం,నల్లగొండ జిల్లాల పట్టభద్రుల అభ్యర్థి అయిన ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు కోరుతూ పాలకుర్తి నియోజకవర్గ పట్టభద్రుల ఎన్నికల సన్నాహక సమావేశం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సభాధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఆర్థిక శాఖ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన ఏనుగుల రాకేష్ రెడ్డిలు పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా హరీష్ రావు పట్టభద్రులను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో 6 గ్యారెంటీ హామీలను ప్రకటించి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిందని పేర్కొంటూ ఆగస్టు 15 లోపు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే రేవంత్ రెడ్డికి దమ్ముంటే తమ పదవికి రాజీనామా చేయాలని సవాల్ విసిరారు మా ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు అందకుండ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పట్టభద్రులకు విజ్ఞప్తి చేయడం జరిగింది అదేవిధంగా ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు ప్రశ్నించే గొంతుకనైన తనను రాష్ట్ర శాసనమండలికి పంపిస్తే నిరుద్యోగుల సమస్యలపై ఉద్యమిస్తూ ఉద్యోగ నోటిఫికేషన్ల కోసం పోరాడుతనన్నారు.మాజీమంత్రి సత్యవతి రాథోడ్ హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఎన్నికల ఇన్చార్జి చల్మడ లక్ష్మీనారాయణ మెట్టు శ్రీనివాస్ గాంధీ నాయక్ పోనుగొట్టి సోమేశ్వరరావు ఎంపీపీ అంజయ్య జెడ్పిటిసి శ్రీనివాస్ మండల అధ్యక్షులు సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం కృషి చేస్తా

**- తీన్మార్ మల్లన్న**



తొర్రూర్ మండలంలోని వెలికట్టే గ్రామంలో గల స్థానిక రామ ఉపేందర్ ఫంక్షన్ హాల్లో వరంగల్ ఖమ్మం మరియు నల్లగొండ జిల్లాల పట్టభద్రుల సన్నహక సమావేశం పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ అనుమండ్ల ఝాన్సీ రెడ్డి సభాధ్యక్షతన జరిగిన సమావేశం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,వరంగల్,ఖమ్మం,నల్గొండ జిల్లాల కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల అభ్యర్థి అయిన తీన్మార్ మల్లన్న ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది.

ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ...నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలంటే తీన్మార్ మల్లన్నను గెలిపించవలసిన అవసరం ప్రతి ఒక్క పట్టభద్రునికి ఉందని తెలుపుతూ గతంలో పట్టభద్రులు పల్లా రాజేశ్వర్ రెడ్డిని గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యల గురించి ఏనాడు కూడా రాష్ట్ర శాసనమండలిలో మాట్లాడకపోవడం సిగ్గుచేటని తెలుపుతూ ఉద్యోగ నోటిఫికేషన్ల విషయంలో నిరుద్యోగులను పూర్తిగా విస్మరించాడని పేర్కొంటూ ఎమ్మెల్సీ పదవిని పూర్తి చేయకుండానే తనకు ఉన్నటువంటి ఆస్తులను కాపాడుకోవడం కోసం జనగామ నియోజకవర్గ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలవడం జరిగిందన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు సీనియర్ నాయకులు పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లికి బోనాలు



**తొలి అక్షరం/ఇనుగుర్తి,మే23:** ఇనుగుర్తి మండలం చిన్ననాగారం ముత్యాలమ్మ దేవస్థానం లోని ముత్యాలమ్మ తల్లి కి గురువారం నెల్లికుదురు మండలం ఎర్రబెల్లి గూడెం యాదవ కులస్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా బోనాలు నిర్వహించారు.ప్రతి సంవత్సరం నిర్వహించే బోనాల జాతరలో భాగంగా భక్తులు ఎడ్ల బండ్లు,ఆటోలు, ట్రాక్టర్లు,కార్ల లో ఆలయానికి తరలివచ్చి ఆ రాత్రంతా అమ్మవారికి భక్తితో పట్నాలు వేసి కొలిశారు.

అనంతరం ఉదయం మహిళలు బోనాలు నెత్తిన ఎత్తుకొని డిజే లు,డబ్బు చప్పులతో శివసత్తుల పూనకాల మధ్య అత్యంత భక్తి శ్రద్ధలతో దేవస్థానం చుట్టూ ప్రదక్షిణలు చేసి లోకపావనికి బోనం నైవేద్యం చెల్లించారు.ఈ సందర్భంగా ఆ గ్రామస్తులు సమృద్ధిగా వర్షాలు కురిసి పాడిపంటలతో ప్రతి కుటుంబం విలసిల్లాలని ముత్యాలమ్మ తల్లి ని వేడుకున్నారు.

## ముత్యాలమ్మ ఆలయ పునః నిర్మాణాన్నికి ముందుకు వచ్చిన దాతలు



**తొలి అక్షరం/మరిపెడ,మే23:** మరిపెడ మండలం గుండెపుడి గ్రామములో గడ్డం వెంకట్ రెడ్డి,గడ్డం విద్యాసాగర్ రెడ్డి,గడ్డం దామోదర్ రెడ్డి వాళ్ల నాన్న,తాత జ్ఞాపకార్థం గతంలో గడ్డం అభిరెడ్డి నిర్మించిన ముత్యాలమ్మ గుడి ఇప్పుడు పాడైపోయి శిథిలావస్థకు చేరుకోగా వారి యొక్క వారసులు గురువారం ఆగమ శాస్త్రి ద్వారా సందర్శించి గుండెపుడి గ్రామంలో ఉన్నటువంటి ముత్యాలమ్మ తల్లి గుడిని పునఃనిర్మాణం కోసం మే,జూన్,జూలై మంచి రోజులు లేక మూడాలు ఉండడం వల్ల ఆగస్టు నెలలో అట్టి గుడిని పునర్నిర్మాణం కోసం ముహూర్తం నిర్ణయించడమైనది.కావున గ్రామ ప్రజలు పెద్దలు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గడ్డం వెంకట్ రెడ్డి,గడ్డం దామోదర్ రెడ్డి,గడ్డం సోమిరెడ్డి,బింగి సోమలింగం, బోడపట్ల యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు




**తొలి అక్షరం/నర్సింహులపేట,మే23:** పట్టభద్రుల ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను జిల్లా ఉపాధి కల్పన అధికారి,పోలింగ్ సెక్టర్ అధికారి రామకృష్ణ, తహసీల్దార్ చప్పిడి నాగరాజు గురువారం పరిశీలించారు.అనంతరం తహసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ...నర్సింహులపేటలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పోలింగ్ కేంద్రం 165,166 కేంద్రాలను పరిశీలించినట్లు ఆయన తెలిపారు.ఈనెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరగనున్నదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సైదులు,రెవెన్యూ,వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలి

**- మాజీ ఉపసర్పంచ్ మారపంగు వెంకన్న**



**తొలి అక్షరం/నర్సింహులపేట,మే23:** వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను భారీ మెజారిటీ తో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు, నరసింహాపురం (బంజర) మాజీ ఉపసర్పంచ్ మారపంగు వెంకన్న అన్నారు.గురువారం స్థానిక విలేకరులతో సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల నాయకులు పడిశాల పరుశరాములు తో కలిసి ఆయన మాట్లాడారు.2017లో బిఆర్ఎస్ ను ఉద్యోగులు,నిరుద్యోగ యువకులను ప్రలోబపెట్టి డబ్బు మద్యంతో గెలిచారని,గత బిఆర్ఎస్ ప్రభుత్వం పలు జీవోలు తెచ్చి నిరుద్యోగ యువకులను, ఉద్యోగస్తులను కన్నీళ్లు పెట్టించిందన్నారు.తీన్మార్ మల్లన్న ఎందుకు జైలుకు పోయిండని,మల్లన్న పై ఎన్ని కేసులు ఉన్నాయో వీటికి కారణం ఎవరో పట్టభద్రులకు తెలుసని అన్నారు.మూడు ఉమ్మడి జిల్లాల్లో బలమైన క్యాడర్ కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు.పట్టభద్రులంతా తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకుందామని సూచించారు.

## ఎమ్మెల్సీగా రాకేష్ రెడ్డి గెలుపును ఎవరు ఆపలేరు

**- మాజీ ఎంపీటీసీ మారపంగు వెంకన్న**



**తొలి అక్షరం/ నర్సింహులపేట, మే23:** నల్లగొండ,ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలుపును ఎవరు ఆపలేరు,విద్యావంతులు,మేధావులు రాకేష్‌రెడ్డి వైపై ఉన్నారని తెలంగాణ ఉద్యమకారుడు,బీఆర్ఎస్ యువ నాయకుడు,మాజీ ఎంపీటీసీ మారపంగు వెంకన్న అన్నారు. గురువారం స్థానిక విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని సమస్యలపై అవగాహన కలిగి రాకేష్‌రెడ్డి నిరుద్యోగులకు, ఉపాధ్యా యులకు, ఉద్యోగులకు సముచిత న్యాయం చేసే ఏకైక వ్యక్తి ఏనుగుల రాకేష్‌రెడ్డిని మండలికి పంపితే అన్ని సమస్యలను పరిష్కరించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. పట్టబద్రులు అందరూ తొలి ప్రాధాన్యత ఓటు రాకేశ్‌రెడ్డికి వేసి గెలిపించాలన్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి

**- సీనియర్ లీడర్ అన్నబిమోజు నాగార్జున చారి**



**తొలి అక్షరం/మిర్యాలగూడ,మే23:** వరంగల్-నల్లగొండ-ఖమ్మం పట్టభద్రుల ఉప ఎన్నిక సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని పలు వార్డుల్లో బీఆర్ఎస్ నాయకులు అన్నభీమోజు నాగార్జున చారీ, పట్టణ మహిళా కమిటీ అధ్యక్షురాలు పెండ్యాల పద్మ, సాంబశివ రావు పట్టభద్రులను కలిసి తమ మొదటి ప్రాధాన్యత ఓటు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు.

# ఏఐటీయూసీ సమ్మెకు మద్దతుగా

# ఎన్హెచ్ఎం కాంట్రాక్టు ఉద్యోగులు

**- జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి బాయి కి వినతి పత్రం అందజేత**

**- ఎన్హెచ్ఎం ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ ఎల్ కరుణాకర్**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),మే23:** మానుకోట జిల్లా మెడికల్ విభాగంలో పనిచేస్తున్న ఎన్హెచ్ఎం కాంట్రాక్టు అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రెండు నెలల జీతం రాని కారణంగా మహబూబాబాద్ జిల్లా నుండి ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరూ శుక్రవారం హైదరాబాద్ కోటి,సుల్తానాబాద్ హెల్త్ ఆఫ్ డైరెక్టర్ నందు జరిగే ఏఐటీయూసీ సమ్మెకు మద్దతు తెలుపుతూ మహబూబాద్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి బాయి కి వినతి పత్రం అందించడం జరిగింది. నేషనల్ హెల్త్ మిషన్ స్కీమ్ లో 78 క్యాడర్లలో పనిచేస్తున్న 17,514 మంది ఉద్యోగులు కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ విధానంలో గత అనేక సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఉద్యోగులు నిత్యం కిందిస్థాయి ప్రజానీకానికి అందుబాటులో ఉంటూ అనేక ప్రాంతాల నుండి విధులకు హాజరవుతుంటారు. కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులు అందరూ పేద, మధ్యతరగతి కి చెందినవారై ఉంటారు. ప్రతినెల 1వ తేదీన జీతం అందితే తప్ప వారి కుటుంబాలు నడిచే పరిస్థితి ఉండదు. గత కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు సక్రమంగా వచ్చే బిల్లు,రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఎందుకు ఎన్హెచ్ఎంలకు బడ్జెట్ కేటాయింపులు జాప్యం జరుగుతున్నది. ఈ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలల్లో ఇంత ఇబ్బందికర వాతావరణ ఏర్పడింది. గత మార్చి, ఏప్రిల్,మే మూడు నెలల వేతనాలు అందకపోవడంలో కార్మికుల పరిస్థితి దయానంగా మారింది. ఇంటికి రాయిలు,పిల్లల ఫీజులు,కుటుంబ పోషణ కష్టంగా మారింది. ఈ విషయంలో అనేక సందర్భాలలో జిల్లాస్థాయి అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కానీ నేటి వరకు కూడా జీతాలు అందలేదు. అనగా మే 23 నెలలో ఒకటవ తేదీన అందాల్సిన జీతాలు ఈరోజు దాకా అందకుంటే మా పరిస్థితి ఏంటి కావున శుక్రవారం రోజు ఏఐసీయూటీ నిర్వహించే నిరసనకి మా మద్దతు ఉంటుంది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎన్హెచ్ఎం ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కుమార్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుక్ముద్దీన్, కార్యవర్గ సభ్యులు సంజీవ్ నాయక్,రఘునాథ్ పాల్గొనడం జరిగింది.

# ఉద్యోగుల సమస్యలపై పోరాడే రాకేష్ రెడ్డిని గెలిపిద్దాం

**-బ్లాక్ మెయిలర్లని పంపించవద్దని కోరిన హరీష్ రావు**





**తొలి అక్షరం/మానుకోట,మే23:** బ్లాక్ మెయిలర్ చీటర్ దొంగలను పట్టబద్రులు నమ్మవద్దని డోర్నకల్ నియోజకవర్గం మరిపెడ పట్టణ కేంద్రంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఉప ఎన్నికల సన్నాక సమావేశంలో డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అధ్యక్షత వహించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి రైతు కుటుంబంలో జన్మించి బిట్స్ బిలానీ యూనివర్సిటీలో గోల్డ్ మెడల్ సాధించిన ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టా బద్రులను,మేధావులను,ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగులను వేడుకున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. మలి, తొలిదశ ఉద్యమంలో ఎంతో పాత్ర పోసిన నల్గొండ ఖమ్మం వరంగల్ జిల్లా ప్రజలు,పట్టబద్రులు చారిత్రాత్మక తీర్పును ఇవ్వడానికి సిద్ధంగా ఉన్న ఉండాలన్నారు. విద్యావంతులు మేధావులు ఎంతో వివేకంగా ఆలోచించి ఓట్లు వేయాలన్నారు.

పెద్దల సభకు విద్యావంతులు, మేధావులు పోవాలే తప్ప మాయగాలు మోసగాళ్లు పోవడానికి అవకాశం ఇవ్వవద్దన్నారు. పుట్టిన గడ్డ రుణం తీర్చుకోవడానికే ఉన్నంత ఉద్యోగం వదిలేసి ఓరుగల్లు అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకోవడానికే వచ్చానే తప్ప పదవుల కోసం రాలేదన్నారు. జీవో 46 ను రద్దు చేసి అంత వరకు పోరాటం చేస్తానన్నారు. ఎమ్మెల్సీగా గెలిచిన తర్వాత వచ్చే గౌరవ వేతనాన్ని నిరుద్యోగుల కోసం ఖర్చు చేస్తానన్నారు. ఓటు మీది పోరాటం ఆరాటం మాది అన్నారు. గతంలో గెలిచిన ఎమ్మెల్సీ నాయకులు ఓరుగల్లు నుండే పెద్దల సభకు వెళ్లారు కావున,అదే స్పూర్తితో నన్ను కూడా పంపుతారనే నమ్మకం ఇక్కడ వచ్చిన పట్టా భద్రులను చూసి కలిగిందన్నారు. కవులు కళాకారులు పుట్టిన గడ్డ ఓరుగల్లు అన్నారు.

మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ... మాయగాలు మోసగాళ్లను చూసి పట్టా బద్రులు మోసపోవద్దని ప్రజల కోసం పోరాడే నాయకుడు రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ నాయకులకు సోకుల మీద ఉండే సొయ్యి ప్రజల మీద లేదన్నారు. కావున ప్రశ్నించే గొంతుకు అయిన రాకేష్ రెడ్డిని గెలిపించాలని కోరారు. మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ..బీఆర్ఎస్ సీనియర్ నేత మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు. భూపాలపల్లి లో పర్యటించిన ఆయన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మొదటి నుంచి గ్రాడ్యుయేట్ ఎన్నిక జరిగినప్పుడల్లా మనమే గెలిచామని,బిట్స్ పిలానిలో గోల్డ్ మెడలిస్ట్ ఆయన రాకేష్ రెడ్డిని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్నీ తుస్సుమన్నాయని,కాంగ్రెస్ ప్రచారంలో 6 గ్యారంటీల్లో ఐదు అమలు చేసినట్లు ఆ పార్టీ నేతలు చెబుతున్నారని,జాబ్ క్యాలెండర్ పత్తా లేకుండా పోయిందని హరీష్ రావు విమర్శించారు. ఉపాధ్యాయుల మీద లాఠీ ఛార్జ్ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని ఇంతవరకు ఇవ్వలేదని ఆరోపించారు. సన్న బియ్యానికే మద్దతు ధర ఇస్తారట.. మన తెలంగాణాలో దొడ్డు బియ్యం ఎక్కువగా పండిస్తామని... పండించిన రైతుల పరిస్థితి ఎంటని ఆయన ప్రశ్నించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగుల జీతాలు పెంచిందని,లిమహిళా గ్రాడ్యుయేట్లు కూడా బీఆర్ఎస్కు సపోర్ట్ చేస్తున్నారన్నారు. మహిళా పథకం కింద వారికి నెలకు రూ. 2,500 ఇస్తాం అని చెప్పి కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. నిన్న వరంగల్ ఎంజీఎంలో కరెంట్ పోయిందన్నారు. విద్యుత్ ఉద్యోగులను కూడా ఈ ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందని హరీష్ రావు పేర్కొన్నారు. అధిక సంఖ్యలో పాల్గొన్న పట్టబద్రుల రాకతో రాకేశ్ రెడ్డి గెలుపు ఖాయం అయిందని అన్నారు. రైతులకు బోనస్ ఇవ్వడం మరిచిపోయి కనీసం తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన వడ్లను కొనే పరిస్థితి లేదన్నారు. తడిసిన వడ్లను ఎవరికి అమ్మాలో తెలియక అయోమయ పరిస్థితిలో రైతంగం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి,ఎమ్మెల్యే అనిల్ జాదవ్,మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి,శంకర్ నాయక్,టిఆర్ఎస్ నాయకులు జాన్సన్ నాయక్,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు,జిల్లా పరిషత్ చైర్పర్సన్ బిందు,వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి,ఎంపీపీ అరుణ రాంబాబు,జడ్పిటిసి శారదా రవీందర్,మున్సిపల్ చైర్ పర్సన్ సింధు,కాలు నాయక్,డోర్నకల్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ నాయకులు,సర్పంచులు,ఎంపిటిసిలు వార్డ్ కౌన్సిలర్లు,మండల పార్టీ అధ్యక్షులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,పట్టా బద్రులు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## ఆలోచించు నేస్తం



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,మే23:**

కల్పవృక్షముకదా చెట్టు మనకు
ఇంటికి కావలసిన కలపనిస్తుంది
పంటికి కావలసిన పండ్లనిస్తుంది
వొంటికి కావలసిన బట్టలిస్తుంది
బ్రతికుండగా నిలవ నీడనిస్తుంది
కడతేరినాక కాల్చను కట్టెనిస్తుంది
కృతజ్ఞత చూపవలసిన మనిషి
కృతఘ్నుడైతే మౌనంగా రోదిస్తుంది,
ప్రకృతిమాత క్రోధిస్తుంది..!!

**- శ్యామ్ తెన్నేటి**

# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి

# తీన్మార్ మల్లన్నను గెలిపించాలి



**తొలి అక్షరం/మానుకోట,మే23:** మానుకోట జిల్లా మరిపెడ మండల కేంద్రంలో ఉమ్మడి వరంగల్,ఖమ్మం,నల్గొండ నియోజకవర్గాల పట్టభద్రుల ఉపఎన్నికల సన్నాహక సమావేశము డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ డాక్టర్.జాటోతు రామచంద్రు నాయక్ అధ్యక్షతన విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్ మాట్లాడుతూ...ఈ నెల27న జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని యూట్యూబ్ ఛానల్ వేదికగా తన పదునైన ప్రశ్నలతో ప్రభుత్వాన్ని ఎదిరించిన తీరుతో ప్రజల అభిమానం గెలిచిన వ్యక్తి మల్లన్న. గత పది సంవత్సరాలు నుండి యువత కోసం మహిళల కోసం అన్ని వర్గాల వారి కోసం న్యాయం జరగాలని ముందు వరసలో నిలిచారని గత ప్రభుత్వం చేసే అరాచకాలపై అలుపెరుగని పోరాటం చేశాడని ప్రజా గొంతుకగా ప్రజా సమస్యలు కోసం పాటుపడ్డారన్నారు. ఎటువంటి అధికారం పదవులు లేనప్పుడే అనేక సమస్యలకు పరిష్కార మార్గం చూపినోడికి అధికారం తోడైతే ఎలా ఉంటుందో ఊహించుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. మల్లన్న పై 100 కేసులు ఉన్నాయని బీఆర్ఎస్ వాళ్లు అంటున్నారని గత ముఖ్యమంత్రి నియంత పోకడను ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నించినందుకే వేలెత్తి చూపినందుకే ఆ అక్రమ కేసులు బనాయించి జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందారని అన్నారు. ఈ ఉప ఎన్నిక బీ ఆర్ ఎస్ వైఫల్యంతో వచ్చిందని పట్టబద్రులంతా తీన్మార్ మల్లన్నను గెలిపించి ప్రశ్నించే గొంతుకే పట్టా భద్రులందరూ పట్టం కట్టి చట్ట సభకు పంపాలని కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ని జిల్లాల్లో అన్నీ నియోజకవర్గాల కంటే మన డోర్నకల్ నియోజకవర్గం నుండి ఎక్కవ మెజార్టీ ఇచ్చి గెలిపించాలని పిలుపునిచ్చారు. అందుకే ఎమ్మెల్సీధాన్యత (1) ఓటు మీప్రశ్నించే గొంతు తీన్మార్ మల్లన్నకే వేసి గెలిపించాలని చట్టసభలకు పంపించి మీకు సేవ చేసే అవకాశం కల్పించాలని నియోజకవర్గ పట్టభద్రులను కోరారు. ఈ ఎన్నికల సన్నాహక సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు జిన్నారెడ్డి భరత్ చంద్ రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు,ఖమ్మం వరంగల్ నల్గొండ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న,ఖమ్మం మరియు మహబూబాబాద్ పార్లమెంటు స్థానాల అభ్యర్థులు రామసహాయం రఘురాం రెడ్డి,పొరిక బలరాం నాయక్,పార్టీ సీనియర్ నాయకులు నూకల నరేష్ రెడ్డి,నియోజక వర్గ పట్టభద్రుల ఓటర్లు నియోజక వర్గం లోని అన్నీ మండలాల అధ్యక్షులు నియోజక వర్గ స్థాయి ముఖ్య నాయకులు. పార్టీ శ్రేణులు భారీ స్థాయిలో పాల్గొన్నారు.

## బాగా చదువుకొని గొప్పగా ఎదగాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),మే23:** పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పైన అవగాహన కార్యక్రమాన్ని మెదక్ పట్టణంలోని హెచ్ కన్వెన్షన్ లో జిల్లా విద్యాశాఖ నిర్వహించింది. ఈ కార్యక్రమానికి మోటివేషనల్ స్పీకర్ మల్లేష్ విద్యార్థులకు ఏ కోర్సు చదివితే ఎలాంటి భవిష్యత్తు ఉంటుందో తెలియజేశారు ముఖ్యఅతిథి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ బాగా చదువుకుని గొప్పగా ఎదగాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన పదవ తరగతి ఫలితాలలో 9.5 నుండి 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు జిల్లా నలుమూలల నుండి పెద్ద ఎత్తున విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి రాధా కిషన్, ఏఎంవో సుదర్శనమూర్తి,డిఎస్ఓ రాజిరెడ్డి,జిల్లా పరీక్షల విభాగం అధికారి రామేశ్వర ప్రసాద్,ఎంఈవోలు నీలకంఠం,బుచ్య నాయక్ పాల్గొన్నారు.

## నృసింహుని కళ్యాణం కమనీయం

**- వైభవంగా శ్రీ యోగానంద నృసింహస్వామి తిరుకల్యాణం**

**- కళ్యాణానికి పోటెత్తిన భక్త జనం**



**తొలి అక్షరం/నర్సింహులపేట,మే23:** దనర్సింహులపేట మండల కేంద్రంలోని అతి పురాతన దేవాలయంగా పేరుగాంచిన కపిలగిరి కొండపై వెలసిన శ్రీ యోగానంద లక్ష్మి నృరసింహా స్వామి కళ్యాణోత్సవం చెంచులక్ష్మి,ఆదిలక్ష్మి అమ్మవార్లతో గురువారం రాత్రి తొమ్మిది గంటలకు అతి వైభవంగా జరిగింది. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు తొలుత ఆలయంలో ఉత్సవ విగ్రహాలను ప్రధాన అర్చకులు కుమారాచార్యులు, సముద్రాల నరసింహాచార్యుల ఆధ్వర్యంలో అగ్ని ప్రతిష్ట,మూల మంత్ర హవచనం పూజలు ప్రారంభిన అనంతరం ఆలయ నిర్వాహకులు నాయిని గౌతమ్ రెడ్డి,శ్రీ యోగానంద లక్ష్మీ నృరసింహ స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో ఎదుర్కోలు నిర్వహించి రాత్రి 9 గంటలకు ఆలయ ప్రాంగణంలో పూలతో అలంకరించిన మండపంపై స్వామివారి ఆదిలక్ష్మి,చెంచులక్ష్మి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలకు పూజలు నిర్వహించి మేళతాళాలను నడుమ కల్యాణ మండపంపై తీసుకువచ్చి కళ్యాణ తంతు కార్యక్రమం నిర్వహించారు. అభిజిత్ లగ్నంలో ఆదిలక్ష్మి,చెంచులక్ష్మి నరసింహ స్వామికి పాణిగ్రహణం(జీలకర్ర బెల్లం)కార్యక్రమం నిర్వహించారు. కాగా అనంతరం మాంగల్య ధారణ గావించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బండి రమేష్, అనుమాండ్ల వెంకట్ రెడ్డి,కొండబత్తిని జగదీశ్వర్, కర్ల నాగన్న,జినుకల రమేష్, కడుదుల రామకృష్ణ,కొండ్రెడ్డి క్రాంతి రెడ్డి,యోగానంద లక్ష్మీనరసింహ స్వామి సేవా సమితి సభ్యులు ఏరనాగి కిషోర్ కుమార్,మంచినీళ్ల యాకూబ్ రెడ్డి,పట్నూరి ప్రేమ్ కుమార్,దాస రోజు శేషు ప్రేమ్.కుమార్,ఇమ్మడి శంకర్రావు. నరేష్. నగేష్. సిహెచ్ సంతోష్ . ప్రేమ్ కుమార్.,వీరేశ్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు సిహెచ్ ఆర్యవైశ్య సోదరులు మోసెట్టి వెంకన్న. వంగపల్లి సీతారాములు తదితరులు ఉన్నారు.

## సిఎంఆర్ రైస్ దిగుమతి లక్ష్యం త్వరితగతిన పూర్తి చేయాలి

**- ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్**



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),మే23:** సిఎంఆర్ రైస్ దిగుమతి లక్ష్యం త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం లోని అరుణాచల శివ రైస్ అండ్ ఫుడ్ ఇండస్ట్రీస్ ని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. మిల్లు సామర్థ్యం, రోజుకు ఎంత మేర ధాన్యం పట్టేది, ఎంత ధాన్యం నిల్వలు ఉన్నవి, హమాలీలు ఎంత మంది వుంది అడిగి తెలుసుకున్నారు. ఖరీఫ్ లో సిఎంఆర్ క్రింద 112 ఏసికే ల రైస్ ఇవ్వాలివుండగా,ఇప్పటికి 22 ఏసికే లు అందించారని అధికారులు కలెక్టర్ కి వివరించారు. జూన్ మాసాంతానికి లక్ష్యం మేర పూర్తిగా సిఎంఆర్ రైస్ అందించాలని రోజుకు 6 ఎసికే లు అందించాలని కలెక్టర్ మిల్లు యాజమాన్యాన్ని ఆదేశించారు. సిఎంఆర్ రైస్ లక్ష్యం పూర్తయ్యే వరకు ప్రైవేటు మార్కెట్ కి ఒక్క క్వింటా ఇవ్వకూడదని ఆయన అన్నారు. సామర్థ్యం మేర పూర్తిగా మిల్లు నడిపంచాలని, సరిపోను హమాలీలు అందుబాటులో ఉంచుకోవాలని ఆయన అన్నారు. లక్ష్యం మేరకు సిఎంఆర్ రైస్ అందించకుంటే నిబంధనల మేరకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్,జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, నేలకొండపల్లి తహసీల్దార్ గౌరీశంకర్, రైస్ మిల్ మేనేజింగ్ పాట్నర్ సంతోష్,అధికారులు తదితరులు ఉన్నారు.

# తెలుగు యాంకర్.. గ్లామర్ డోస్‌లో ఎప్పుడూ కొత్తగానే..



స్రవంతి చొక్కారపు.. ఈ పేరు టాలీవుడ్ లో ప్రస్తుతం ఓ సెన్సేషన్ గా మారింది. రాయలసీమ యాసతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ అందమైన యువతి, నవ్వుతో ఎంతో మందిని ఫిదా చేస్తోంది. ఇటీవల గామి సినిమా ప్రమోషనల్ ఈవెంట్ లో విశ్వక్ సేన్ స్రవంతిని ప్రశంసించారు. హీరోయిన్ల కన్నా ఆమె అందమైన చీరలు కడుతున్నారని పేర్కొన్న విశ్వక్, స్రవంతిని మరింత వెలుగులోకి తీసుకువచ్చారు. రాయలసీమ యాసలో ఆమె చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ క్రేజ్ తోనే స్రవంతి బిగ్ బాస్ షోలో పాల్గొనే అవకాశం పొందింది. హౌస్ లోకి అడుగుపెట్టిన తర్వాత తన గ్లామర్, యాటిట్యూడ్ తో బుల్లితెర ఆడియన్స్ ను ఆకట్టుకుంది. అయితే, టాప్-5 వరకు చేరుకోలేకపోయినా, తన ప్రత్యేకతతో మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. బిగ్ బాస్ తర్వాత స్రవంతి పాపులారిటీ పెరిగిపోయింది. సోషల్ మీడియాలో ఆమె యాక్టివిటీ గణనీయంగా పెరిగింది. ఈ క్రేజ్ ను క్యాష్ చేసుకుంటూ కొత్త కొత్త ఫోటోలను పోస్ట్ చేస్తూ నెటిజన్లను ఆకట్టుకుంటోంది. పెళ్లైనప్పటికీ గ్లామర్ షో విషయంలో తగ్గేదేలే అంటూ, మోడ్రన్ మరియు ట్రెడిషనల్ ఔట్ ఫిట్స్ లో ఫోటోలు పోస్ట్ చేస్తూ అందరిని మైమరపిస్తోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో స్రవంతి పోస్టులు వైరల్ అవుతున్నాయి. ఇటీవల ఒక ఫోటోలో ఫుల్ టాప్ వేసుకుని మెలికలు తిరుగుతూ పోటోలకు పోజులు ఇస్తూ అందాలను ఆరబోసింది. ఈ పిక్ నెటిజన్లను తెగ ఆకట్టుకుంది. స్కిన్ షోతో యువతకు కిర్రెక్కిస్తోంది. స్రవంతి ఫోటోకు ఫిదా అయిన నెటిజన్లు తెగ షేర్ చేస్తున్నారు. స్రవంతి తన సౌందర్యంతో కుర్రకారుకు గుండెలను ఎట్రాక్ట్ చేస్తోంది. ఆమె గ్లామర్ షోతో ఎంతో మంది అభిమానులను సంపాదించుకుంటోంది. వెరైటీ ఫోటోషూట్ లతో సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తూ, తెలుగు సినీ ప్రేక్షకుల మనసులను దోచుకుంటోంది. ఇక ఈ అందంతోనే ఆమె సోషల్ మీడియాలో ఫాలోవర్స్ సంఖ్యను పెంచుకుంటోంది. ఇక యాంకర్ గా కూడా ఆమెకు అవకాశాలు పెరుగుతున్నాయి. మరి సినిమాల్లో ఏమైనా అవకాశాలు అందుకుంటుందో లేదో చూడాలి.



# నక్లెస్ కంటే అందంగా ప్రియాంక నెక్!



గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా ఫ్యాషన్ ఎంపికల గురించి చెప్పాల్సిన పనిలేదు. డిజైనర్ డ్రెస్సుల్లో తనదమైన మార్క్ అప్పిరియన్స్ తో తప్పనిసరి.డిజైనర్ డ్రెస్సుల్లో తనదమైన మార్క్ అప్పిరియన్స్ తో తప్పనిసరి. ఫోటో షూట్లు..కవర్ పేజీల కోసం అమ్మడి ఎంపికలు సంథింగ్ స్పెషల్ గా హైలైట్ అవుతుంటాయి. ఇక ప్రత్యేక ఈవెంట్ల కోసం ఇంకెంత అందంగా ముస్తాబవుతుందో చెప్పాల్సిన పనిలేదు. అందులోనూ కేన్స్ లాంటి ఉత్సావాల్లో పాల్గొంటే ప్రియాకం బ్రాండ్ ని మామూలుగా వేయదు. తాజాగా జరుగుతోన్న కేన్స్ ఉత్సవాల కోసం ముస్తాబైన ఓ పిక్ నెట్టింట వైరల్ అవుతుంది. అందులో అమ్మడు స్కిన్ టైట్ షోల్డర్ లెస్ డిజైనర్ గౌనులో తళుక్కున మెరిసింది. డార్క్ బ్లూ అండ్ వైట్ కాంబినేషన్ లో పీసీ బ్యూటీని ఆ డిజైనర్ మరింత రెట్టింపు చేసింది. ప్రత్యేకంగా నెక్ ని హైలైట్ చేస్తూ ఇన్ స్టాలో ఓ రీల్ వైరల్ అవుతుంది. అందమైన మృదువైన నెక్ పై ఆ బ్యూటీని రెట్టింపు చేస్తూ ధరించిన నెక్లస్ ఎంతో అందంగా ఉంది. ఆ బ్యూటీని మించి పీసీ నెక్ మరింత అందంగా ఫోకస్ అవుతుంది. పీసీ స్కిన్ టోన్ పై నెక్లెస్ మిరుమిట్లు గొలు పుతోంది. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. పీసీ నెక్ బ్యూటీపై కామెంట్లు అంతే ఆసక్తికరం. కేన్స్ ఉత్సావాలు ముగిసేలోపు పీసీ నుంచి ఇలాంటి ట్రీట్ ఇంకా కంటున్యూ అవుతూనే ఉంటుంది. ఇప్పటికే భారతీయ నటీమణుల రెడ్ కార్పెట్ వాక్ తో కేన్స్ వెడెక్కింది. వీదేశీ భామల్ని సైతం ఇండియన్ మోడల్స్ పక్కకు నెట్టేస్తున్నారు. ప్రస్తుతం ప్రియాకం చోప్రా హాలీవుడ్ సినిమాలతో బిజీగా ఉంటోన్న సంగతి తెలిసిందే. కెరీర్ ని అక్కడే ప్లాన్ చేసుకుని ముందుకు సాగుతుంది. అలాగని బాలీవుడ్ ని లైట్ తీసుకోలేదు. అవకాశాలు వస్తే ఇక్కడ నటించడానికి సిద్దంగానే ఉంది.

# నభా హీట్ ట్రీట్.. సమ్మర్ కంటే ఎక్కువే..



కన్నడ బ్యూటీ నభా నటేష్ తెలుగు తెరకు పరిచయం చేయాల్సిన అసవరం లేని పేరు. ఆమె తన అందాలతో ఎప్పుడో కుర్రకారు మనసు దోచేసింది. మోడల్ గా కెరీర్ మొదలుపెట్టిన ఈ బ్యూటీ చాలా తక్కువ కాలంలోనే హీరోయిన్ గా గుర్తింపు సాధించింది. కన్నడలో వరస ఆఫర్లు రావడంతో ఈ బ్యూటీ పై టాలీవుడ్ దర్శకుల కన్ను పడింది. ఇంకేముంది నన్ను దోచుకుందువటే సినిమాతో తెలుగు తెరకు పరిచయమై అందరి మనసు దోచేసింది. ఆ తర్వాత వరసగా ఆఫర్లు క్యూ కట్టాయి. ఇస్మార్ట్ శంకర్ లో అయితే అదరగొట్టేసింది. అందం నటన విషయంలో తనకు తిరుగలేదని నిరూపించుకుంది. ఆ మూవీలో తన లోని గ్లామర్ డోస్ ని పరిచయం చేసింది. ఆ మూవీ బ్లాక్ బస్టర్ హిట్ కావడంతో బ్యూటీ ఆఫర్లు క్యూ కట్టినట్లే అని అందరూ అనుకున్నారు. కానీ సీన్ రివర్స్ అయ్యింది. అవకాశాలు తగ్గిపోయాయి. రావడానికి కొన్ని ఛాన్సులు వచ్చాయి కానీ పెద్దగా క్లిక్ అవ్వలేదు.అయినా ఈ బ్యూటీ ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో తన అభిమానులను అలరించడంలో ఎప్పుడూ ముందుంటుంది. సాధారణ ఫోటో షూట్ లు కాకుండా కొంచెం క్రేజీగా ఆలోచిస్తూ ఉంటుంది. ఆమె ఫోటో షూట్ లలో ఆమె క్రేజీనెస్ తెలిసిపోతూ ఉంటుంది. తాజాగా సమ్మర్ స్పెషల్ ట్రీట్ ని అందజేసింది. బుల్లి గౌను వేసుకొని తన సొగసైన కాళ్లు ముందర అందాలను చూపిస్తూ చేతిలో మామిడి పండు పట్టుకొని ఊరిస్తోంది.పచ్చిక బయళ్ల మధ్య మంచిగా తెల్లటి దుప్పటి పక్కనే పండ్లు చదవడానికి పుస్తకాలు అన్నీ సెట్ చేసుకొని మరీ ఫోటో షూట్ చేయించుకుంది. ప్రకృతిని ఆస్వాదిస్తూనే తన అందాలను చూపిస్తూ ఆకట్టుకుంది. తెలుపు రంగు ఫ్లోరల్ స్లీవ్ లెస్ గౌను లో నిజంగా బార్బీ గర్ల్ లా క్యూట్ గా కనిపించింది. ఇప్పుడు ఈ ఫోటోలు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటు న్నాయి. ప్రస్తుతం నభా నటేష్ చేతిలో ఎలాంటి సినిమాలు లేవు. దాదాపు రేండెళ్లుగా ఈ బ్యూటీకి ఏ ప్రాజెక్ట్ కూ సైన్ చేయలేదు. దీంతో మళ్లీ కెరీర్‌ను మళ్లీ గాడీలో పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. చివరగా నితిన్ మాస్ట్రో మూవీలో నటించిం ది. మరి మళ్లీ ఈ అందాన్ని వెండితెరపై చూసేది ఎప్పుడో.

# అందాల రకుల్ బ్లూ బికినీ షో



కన్నడ చిత్రం గిల్లి సినిమాతో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్. తెలుగు లో ఈ అమ్మడు కెరటం సినిమా ద్వారా ఎంట్రీ ఇచ్చింది. అయితే ఈమెకు సక్సెస్ ను తెచ్చి పెట్టిన సినిమా మాత్రం వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్. ఆ సినిమా ఘన విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో ఇండస్ట్రీలో అందరి దృష్టిని ఆకర్షించింది.టాలీవుడ్ స్టార్ హీరోలు అయిన మహేష్ బాబు, రామ్ చరణ్, అల్లు అర్జున్, ఎన్టీఆర్ లతో పాటు ఇంకా పలువురు ఇతర భాషల స్టార్స్ తో కూడా సినిమాలు చేసి సౌత్ స్టార్ హీరోయిన్ గా పేరు దక్కించుకుంది. బాలీవుడ్ లో కూడా ఈమె సందడి కొనసాగింది. ఈ మధ్య కాలంలో కాస్త ఆఫర్లు తగ్గినా కూడా సోషల్ మీడియాలో మాత్రం ఈమె జోరు కంటిన్యూ అవుతుంది. ఓ రేంజ్ అందాల ఆరబోత చేస్తూ ఫోటోలకు ఫోజ్ లు ఇస్తూ ఆకట్టుకుంటూ ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అందాల సముద్రపు అందం మధ్య రకుల్ ప్రీత్ సింగ్ బ్లూ బికినీ లో అంతకు మించి అన్నట్లుగా అందంగా కనిపిస్తూ చూపరులను ఆకర్షిస్తుంది. పెళ్లి తర్వాత కూడా ఈ అమ్మడి అందం ఏమాత్రం తగ్గలేదు అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. కాజల్ అగర్వాల్ పెళ్లి తర్వాత మళ్లీ హీరోయిన్ గా బిజీ అయ్యింది. అలాగే రకుల్ కూడా లేడీ ఓరియంటెడ్ సినిమాలకు ఓకే చెప్పడం ద్వారా ఇండస్ట్రీలో బిజీ అయితే బాగుంటుంది కదా అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి సోషల్ మీడియాలో మాత్రం అందాల షో ఓ రేంజ్ లో చేస్తుంది.



# 'ఖుషీ' తర్వాత సమంత ముంబైకా?

సమంత టాలీవుడ్ ని వదిలేసి బాలీవుడ్ కి వెళ్లిపోతుందని కొన్ని నెలలుగా ప్రచారం సాగుతోన్న సంగతి తెలిసిందే. కానీ ఇంత వరకూ సమంత హైదరాబాద్ ని వదిలింది లేదు...ముంబైకి మకాం మార్చింది లేదు. హైదరాబాద్ టూ ముంబై తిరుగుతూ రెండు భాషల్లోనూ సినిమాలు చేస్తోంది. అయితే టాలీవుడ్ కన్నా.. బాలీవుడ్ పైనే ఎక్కువగా ఫోకస్ పెట్టి పనిచేస్తుందన్నది వాస్తవం. వరుసగా అక్కడ వెబ్ సిరీస్ లు లాక్ చేయడంతో ఈ విషయం అర్ధమవుతుంది. ఇప్పటికే ఫ్యామిలీ మ్యాన్ సిరీస్ లో కంటున్యూ అవుతుంది. అలాగే హిందీ వెర్షన్ 'సీటాడెల్' లో నటిస్తుంది. తాజాగా మరో కొత్త వెబ్ సిరీస్ కి సైన్ చేసింది. అలాగే కోలీవుడ్ ..ఇంగ్లీష్ లో 'చెన్నై స్టోరీ' అనే కొత్త సినిమాకి సంతకం చేసింది. ఇది అమ్మడికి హాలీవుడ్ డెబ్యూ. దీంతో సమంత ప్లానింగ్ లో మార్పులొస్తున్నట్లు కనిపిస్తుందని బాలీవుడ్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం సాగుతుంది. బాలీవుడ్ ని మించి సామ్ కెరీర్ ప్లానింగ్ చేస్తుందన్నది తాజా అప్ డేట్. ప్రియాంక చోప్రా..దీపికా పదుకొణేలా హాలీవుడ్ లో కూడా ఫేమస్ అవ్వాలని ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు టాక్ వినిపిస్తుంది. ఈ నేపథ్యంలో అమ్మడు ఇన్ స్టాలో ఇంటర్నేషనల్ బ్రాండ్ లని ప్రమోట్ చేస్తుందని అంటున్నారు. సమంత ప్లానింగ్ నిజంగా హాలీవుడ్ అయితే గనుక హైదారాబాద్ లో ఉంటే పనవ్వదు. మకాం ముంబైకి మార్చాల్సిందే.హాలీవుడ్ యాక్ట్ విటీస్ అన్ని ముంబై నుంచే జరుగుతుంటాయి. హాలీవుడ్ ఏజెన్సీలన్నీ ముంబైలోనే కొలువు దీరాయి. ఈ నేపథ్యంలో సమంత రెండు..మూడు నెలల్లో మకాం పూర్తిగా ముంబైకి మార్చేస్తుందని కొత్త ప్రచారం తెరపైకి వస్తుంది. ఈ క్రమంలో సమంతకి తెలుగులో అవకాశాలు వస్తున్నా కొత్త సినిమాలు వేటికి సంతకం చేయలేదని అంటున్నారు. 'ఖుషీ' సినిమా షూటింగ్ అనంతరం ముంబై కి వెళ్లిపోతుందని జోరుగా చర్చ సాగుతుంది. ఈ ప్లాన్ లో భాగంగానే సమంత ముంబైలో ఫ్లాట్ కూడా కొనుగోలు చేసినట్లు పరిశ్రమలో ముచ్చటించు కుంటున్నారు.